MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 273 | మంగళవారం 22 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# భయపడే ముచ్చటే లేదు

నాసిరకం మద్యంతో ప్రాణాలు తీశారు: జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్

మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారు

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించింది

ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. ఏపీ సచివాలయంలో -

మిగతా3లో




## జిల్లాలు, మండలాల పేర్ల మార్పులపై మంత్రివర్గ ఉపసంఘం

- సభ్యులుగా ఏడుగురు మంత్రులు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- స్థానిక ప్రజలు, జాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం
- కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

## రాష్ట్రంలోచేనేత సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత

వర్క్ షెడ్లతో పాటు సోలార్ లైటింగ్ యూనిట్ల ఏర్పాటు

**అంకుశం న్యూస్అనకాపల్లిలి : జులై 22**

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. మంగళవారం సాయంత్రం అనకాపల్లి పట్టణంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితను బీసీ వెల్ఫేర్, బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళి శాఖాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం మంత్రి సవిత డిపార్ట్ మెంట్ల వారీగా అధికారులతో మాట్లాడారు. చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. చేనేత సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని

- మిగతా2లో



## వైకాపా నేత అనిల్ కుమార్ యాదవ్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

- అనిల్ అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని ఏపీ పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.
- విచారణలో శ్రీకాంత్‌రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం
- ఇదే కేసులో మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టయి రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే.
- “అనిల్ కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో నాకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయి.



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి నెల్లూరు**

క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా కేసులో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన వైకాపా నేత, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో ఆయన అడ్డంగా దొరికిపోయారు. అనిల్ అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని

- మిగతా3లో

## తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణానికి కమిటీ



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు

టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**అంకుశం ప్రతినిధి తిరుమల జూలై 22**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి విచ్చేసే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించేందుకు రూ.4.35 కోట్లు కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. వివరాలు తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీకి అనుగుణంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయం.

- మిగతా2లో

## మామిడి రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- మామిడి రైతులకు క్వింటాకు రూ.1,490
- 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్దతు ధరను చెల్లించనున్నాయి
- నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు.

- మిగతా3లో

# జిల్లాలు, మండలాల పేర్ల మార్పులపై మంత్రివర్గ ఉపసంఘం

**అమరావతి :** జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్లు మార్పులు చేర్పుల కోసం అధ్యయనం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక ప్రజలు, జాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రమానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. దీనికి కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉపసంఘంలోని మంత్రులు పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని తెలిపారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది. సామాజిక, ఆర్థిక, అభివద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు నిర్ణయించాలని ఆదేశించింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, సీసీఎల్ఏకు




ఆదేశాలు జారీ చేశారు.

# చంద్రబాబు మోసాలు జనంకు వివరించాలి







**- పామిడిలో 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ'**

**- వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి**

**అంకుశం న్యూస్ గుంతకల్ జూలై 22:** చంద్రబాబు మోసాలను జనంకు వివరించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశారని విషయాలను ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ నాయకులు కార్యకర్తలు చెప్పాలని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కార్యకర్తలకు సూచించారు. గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడిలో వైసీపీ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ' కార్యక్రమం.. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ఏడాదిగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన నాయకులు.. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లు ఆవిష్కరణ అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు. చంద్రబాబు ఏ ఎండకు ఆ గొడుగు పట్టేరకం. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట. అని వెంకట్రాం రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలు మోసపోతూనే ఉన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది కాలంలో ఒక్క హామీని అమలు చేయలేదు. సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ప్రజలకు రూ. 81 వేల కోట్లు బాకీ పడింది. అని ప్రజలకు వివరించాలని వెంకట్రాంరెడ్డి కార్యకర్తలకు కోరారు. ప్రజల పక్షాన వైసీపీ పోరాటం చేయడం వల్ల తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అందించారు. ఇంకా లక్షలాది మందికి పథకం అందలేదు. 2024- 25 సంవత్సరంలో తల్లికి వందనంను చంద్రబాబు ఎగ్గొట్టారు.లిఅని వెంకట్రామిరెడ్డి అన్నారు. రైతుకు ఆర్థిక సాయం అందించాలని కోరితే 'మోదీ ఇస్తేనే' నేను ఇస్తానని చంద్రబాబు అంటున్నాడు. భవిష్యత్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తే రాజు.. వాళ్లు చెప్పిందే జరుగుతుంది. ఇది జగన్ మాట. ఎమ్మెల్యే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లు ఉన్నాయి. గతంలో ఎన్నికలకు ఏడాది ముందు మాత్రమే టీడీపీ నాయకులు బయటకు వచ్చారు. కానీ మనం ప్రజల తరపున ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చేశాం. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ. 17500 ఇచ్చాం. చంద్రబాబు మోసాల వల్ల ఎంత నష్టం జరిగిందో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలి. అని వెంకట్రాం రెడ్డి అన్నారు. గ్రామ స్థాయిలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధులు 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంలో పాల్గొనాలి. గతంలో వైఎస్ జగన్ నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించారు. ప్రతి పైసా ప్రజలకు పారదర్శకంగా చేరింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రకృతి సహకరించడం లేదు. వర్షాలు కురవడం లేదు. అని అనంత వెంకట్రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు

## ఈ చలాన్ పేరుతో వస్తున్న నకిలీ
# ఏపీకే ఫైల్ తో జాగ్రత్తగా ఉండండి

**- ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయకండి**

**- లిజిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 22:** ఈ చలాన్ పేరుతో వచ్చే సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్? పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో '»RTO Traffic Challan.apk"అనే పేరుతో వైరల్ అవుతోందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్? నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఇదివరకు పిఎం కిసాన్ యోజన, ఎస్బీఐ క్రెడిట్ కార్డులు, రివార్డులు, కెవైసి అప్డేట్ పేర్లతో సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు నూతన ఎత్తుగడకు పథకం వేసి ట్రాఫిక్ చలానా పేరుతో ప్రజలను లూటీ చేసేందుకు సిద్ధమయ్యారనే గుర్తించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఈ చలాన్ పేరున నేరం ఇలా :**

ముందుగా ఏపీకేఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్? గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా apk ఫైల్‌ను క్లిక్ చేసి ఇన్‌స్టాల్ చేస్తారు. వెంటనే ...మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్?లు వస్తాయి.

**APK ఫైల్ ను మీరు ఇన్‌స్టాల్ చేస్తే :**

అది మీ SMS లను యాక్సెస్ చేయగలదు (OTPలను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్‌ను ఓ రిమోట్? మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు.

**ప్రజలకు సూచనలు :**

గుర్తు తెలియని, అనధికార లింక్‌లను క్లిక్ చేయకండి. APK ఫైల్స్ డౌన్‌లోడ్ చేయకండి. Whats App గ్రూపుల్లో షేర్? చేస్తే వచ్చే మెసేజ్‌లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేసి వాటిని అలా పెడతారు. యాప్స్‌ను ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేయండి. OTP అలర్ట్స్‌ను ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి. అని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. సైబర్ నేరాల పట్ల ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in ద్వారా



తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# గోదావరి జిల్లాల కల -కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్

**రాజమండ్రి :** గోదావరి జిల్లాల ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణం ఎంతకూ మొదలు కావడం లేదు. పుష్కరాలకు పుష్కరాలు గడిచిపోతున్నా ఈ రైల్వే లైన్ మాత్రం అలా వెనకబడిపోతూనే ఉంది. కొవ్వూరు నుంచి భద్రాచలం వైపు రైల్వే లైన్ నిర్మాణం వేగవంతం చేయాలని కోరుతూ రాజమండ్రి ఎంపీ మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధ్రీశ్వరి ఇటీవల సికింద్రాబాద్ లో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ను కలిశారు." ఈ రైల్వే లైన్ శాంక్షనై చాలా ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం ముందుకు సాగడం లేదనీ దీనిపై దృష్టి పెట్టాలని ఆమె దక్షిణ మధ్య రైల్వే జీఎంని కోరారు. సర్వే కూడా పూర్తి అయిపోయిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం మొదలు కావడం లేదని " ఆమె శ్రీ వాత్సవ కు తెలిపారు. గత 40 ఏళ్ళుగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టు టూరిజం, సరుకు రవాణా, ప్రజల సౌకర్యాలపరం గా చాలా ముఖ్యమైన రైల్వే లైన్" గా ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టు కే అయ్యే ఖర్చులో రాష్ట్ర వాటాగా 50 శాతం భరించాల్సి ఉంది. అలాగే కొంత భూసేకరణ కూడా జరగాలి. ఇదే విషయాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ వివరంగా ఎంపీ దగ్గుబాటి పురంధ్రీశ్వరికి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తన వాటా ఇచ్చేసింది అనీ భద్రాచలం నుండి సత్తుపల్లి వరకూ లైన్ పూర్తి అయిపోయిందని ఏపీ ప్రభుత్వం ఇంకా తన వంతు వాటా ఇవ్వలేదని ఆ ప్రక్రియ పూర్తయితే కొవ్వూరు వైపు నుంచి కూడా పనులు ప్రారంభిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం తెలిపినట్టు ఎంపీ కార్యాలయం ప్రకటించింది. మరి దీనిపై ఏపీ ప్రభుత్వం ఎప్పటికి ముందుకు వస్తుందో చూడాలి. 40 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ గోదావరి జిల్లాల ప్రజలకు ఎప్పటినుంచో ఒక కలగా ఉండిపోయింది. ప్రస్తుతం రాజమండ్రి నుంచి భద్రాచలం వెళ్లాలంటే రంపచోడవరం మారేడుమిల్లి మీదుగా ఘాట్ రోడ్, లేదు గోపాలపురం, అశ్వరావుపేట, జంగారెడ్డి గూడెం మీదుగా మరో హైవే రూట్ ఉన్నాయి. ఇది కాకుండా గోదావరి మీదుగా లాంచీల్లో వెళ్లే అవకాశం ఉన్నా అది బాగా టైం తీసుకుంటుంది. పైగా మధ్యలో రెండు లాంచీలు మారాలి. అదే కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ వచ్చేస్తే ప్రజలకు ఖర్చు,టైం రెండూ కలిసి వస్తాయి. పైగా ఇంతవరకూ రైల్వే లైన్ లేని చాలా ప్రాంతాలకు ట్రైన్ వెళ్లే అవకాశం అందుబాటులోకి వస్తుంది. అవన్నీ అద్భుతమైన సీనిక్ బ్యూటీ ఉన్న ప్రాంతాలు కావడంతో టూరిజం పరంగానూ ఈ రైల్వే లైన్ లాభసాటిగా ఉంటుంది. పైపెచ్చు గిరిజన ప్రాంత రైతులకు తమ ఉత్పత్తులను ఈజీగా రవాణా చేసుకునే ఛాన్స్ దొరుకుతుంది. ఈ రూట్ పూర్తయితే వైజాగ్ -సికింద్రాబాద్, కాకినాడ -సింగరేణి మధ్య మరో రూట్ అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. బొగ్గు, స్టీల్ లతో పాటు పారిశ్రామిక ఉత్పత్తులను ఈ రూట్లో ఈజీగా ట్రాన్స్పోర్ట్ చేయొచ్చు. అందుకే ఆ ప్రాంత ప్రజలు కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైన్ ఎప్పుడు పూర్తవుతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతానికి సమాచారం మేరకు కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్ దేవరపల్లి,గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, దమ్మపేట, అశ్వరావుపేట, జీలుగుమిల్లి, సత్తుపల్లి లాంటి ఊళ్ళ గుండా సాగుతుంది. 2012-13 లో 119 కిమీ దూరం కవర్ చేసేలా 1445 కోట్లు వ్యయం ౦౦౦

## రాష్ట్రంలోచేనేత సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్ ల ద్వారా అమ్మాయి పెంచాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అర్హులైన నేతన్నలకు వర్క్ షెడ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వర్క్ షెడ్లలో సోలార్ లైటింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు.

**హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడండి**

వర్షాకాలం నేపథ్యంలో బీసీ హాస్టల్ విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. వేడి తాజా ఆహారం అందించాలన్నారు. హాస్టళ్ల అభివృద్ధికి సీఎస్సార్, డీఎమ్మార్ ఫండ్స్ సేకరణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎంపీలను కలిసి ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధుల సమీకరించాలన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఫలితాలు శాతం పెంపుదలకు ఇప్పటి నుంచే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.

**యువత ఉపాధికి యూనిట్లు నెలకొల్పండి**

ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా యువతకు ఉపాధి కల్పనకు సబ్సిడీ రుణాలతో కూడిన యూనిట్లు నెలకొల్పాలని మంత్రి సవిత ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా ఏర్పాటు చేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి స్థానిక ఎమ్మెల్యేలకు తెలియజేయాలన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ అవకాశాలను అత్యధిక మంది యువతకు వినియోగించుకునే అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శ్రీదేవి, ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ఏడీ పద్మ, లేపాక్షి మేనేజర్ కార్తీక్, ఆప్కో మేనేజర్ రమణమూర్తి, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్ వెంకటేశ్వర్లు, బీసీ కార్పొరేషన్ ఉండీ పెంటోజీరావు, చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి ఆర్వీ మురళీకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణానికి కమిటీ

-మొదటిపేజీ తరువాయి

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు (లాంజ్ లు) ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని నిర్ణయం.అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతవరణం పెంపొందించేందుకు నిర్ణయం.

లి తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ మరియు డీపీఆర్ రూపొందించాలని నిర్ణయం.

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు, వివిధ దేశాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. దీనిపై టీటీడీ ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసి సదరు కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయం. శ్రీవారిసేవను మరింత విస్తృత పరిచి భక్తులకు స్వచ్ఛంద సేవను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు 4 కోఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆమోదం. శ్రీవారి భక్తులు సైబర్ మోసాలకు గురికాకుండా నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం. తిరుమలలోని కళ్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు మరింత మెరుగైన సౌకర్యాలతో పాటు పారిశుద్ధ్యం, భద్రతను పెంపొందించేందుకు నిపుణులను సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం.

లి తిరుమలలో పరిపాలన సౌలభ్యం కోసం అన్ని విభాగాలు ఒకచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలన భవనం నిర్మాణానికి ఆమోదం. అదేవిధంగా తిరుమలలో పాత బడిన హెచ్వీడీసీలోని ఆరు బ్లాకులు, బాలాజీ విశ్రాంతి గృహం, ఆంప్రో గెస్ట్ హౌస్, అన్నపూర్ణ క్యాంటీన్, కళ్యాణి సత్రాలను ఐఐటీ నిపుణుల సూచన మేరకు తొలగించాలని నిర్ణయం. ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం పాల్గొన్నారు.

## భయపడే ముచ్చటే లేదు

-మొదటిపేజీ తరువాయి

పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని ధ్వజమెత్తారు పవన్ కల్యాణ్. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహరించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించుకోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..? అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని వార్నింగ్ ఇచ్చారు పవన్ కల్యాణ్. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహరిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## వైకాపా నేత అనిల్ కుమార్ యాదవ్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

-మొదటిపేజీ తరువాయి

ఏపీ పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విచారణలో శ్రీకాంత్‌రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇదే కేసులో మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టయి రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. "అనిల్ కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో నాకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయి. 2023 ఆగస్ట్ నుంచి అనిల్, కాకాణితో క్వార్ట్జ్ వ్యాపారం చేశాను. లీజు గడువు ముగిసినా రుస్తుం మైన్ నుంచి క్వార్ట్జ్ తీశాం. వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసరెడ్డి క్వారీ పనులు చూసుకున్నారు. పర్యవేక్షించినందుకు నాకు టన్నుకు రూ. 1000 ఇచ్చేవారు. క్వార్ట్జ్‌ను ఏనుగు శశిధర్‌రెడ్డి పొలంలో డంప్ చేసేవాళ్లం. ఆయనకు ఎకరాకు రూ. 25వేలు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాం. రుస్తుం మైన్ నుంచి తీసిన క్వార్ట్జ్‌ను చైనాకు పంపాం. దువ్వారు శ్రీకాంత్‌రెడ్డితో క్వార్ట్జ్‌ను ఎగుమతి చేయించేవాళ్లం. వచ్చిన డబ్బుతో స్థిరాస్తి వ్యాపారం చేశాం. నేను, అనిల్ కలిసి గూడూరులో 100 ఎకరాల్లో, నాయుడుపేట వద్ద 50 ఎకరాల్లో వెంచర్లు వేశాం. హైదరాబాద్‌లో రెండు హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాం. మణికొండ అల్కాపురిలో హెవెన్లీ హోమ్స్, తుర్కయాంజల్‌లో గ్రీన్ మెడోస్ పేరిట వెంచర్లు వేశాం. 2024లో ప్రభుత్వం మారాక కేసులకు భయపడి నేను హైదరాబాద్‌కు మకాం మార్చాను"అని శ్రీకాంత్‌రెడ్డి పోలీసులకు తెలిపినట్లు సమాచారం.

## బంగాళాఖాతంలోకి ప్రవేశించిన 'విఫా'..

**విశాఖపట్నం:** మరో 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. "విఫా" తుఫాన్.. చైనా, హాంకాంగ్‌లో బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే.. "విఫా" తుఫాను అవశేషం... తీరం దాటిన తర్వాత బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. క్రమేపీ బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. వచ్చే మూడు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# హంద్రీనీవా ద్వారా ముదిగుబ్బ మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం





**- రైతులకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హామీ**

**- యోగివేమన రిజర్వాయర్ కు నీరందించే పనుల పరిశీలన**

**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 22:** హంద్రీనీవా కాలువ ద్వారా ముదిగుబ్బ మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలం మలకవేముల దగ్గర హంద్రీనివా కాలువ ప్రాంతాన్ని శ్రీరామ్ పరిశీలించారు. హంద్రీనీవా అధికారులతో పాటు మైనర్ ఇరిగేషన్ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు ఆయన వెంట వచ్చారు. ప్రస్తుతం కాలువ లైనింగ్ జరుగుతున్న నేపథ్యంలో ముదిగుబ్బ మండలంలోని యోగివేమన రిజర్వాయర్ తో పాటు పలు చెరువులకు నీరందించేలా రెండు గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను శ్రీరామ్ స్వయంగా పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. ఈ రెండు గేట్ల ద్వారా సానేవారిపల్లి చెరువు నుంచి మద్దిలేరు వంక మీదుగా యోగివేమనకు నీరందేలా ప్రణాళిక చేశారు. మార్గమధ్యలో సుమారు చెక్ డ్యామ్ లు,కుంటలకు నీరు అందనుంది. అయితే రైతులు ఇంకా కొన్ని ప్రాంతాలకు నీరందించాలని శ్రీరామ్ కు విజ్ఞప్తి చేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు కాలువకు మరో రెండు గేట్లు అదనంగా పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ విషయంపై జలవనరులశాఖ మంత్రితో పాటు హంద్రీనీవా అధికారులతో మాట్లాడుతామన్నారు. ముదిగుబ్బ మండలంలో మొదటి నుంచి సాగు, తాగునీటి సమస్య ఉందన్నారు. గత ఐదేళ్లలో దీనిని ఎవరూ పట్టించుకోలేదని.. ఎన్నికల ముందే తాము హామీ ఇచ్చిన విధంగా ఇక్కడ సాగు, తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ చేస్తున్న నేపథ్యంలో చెరువులకు, రిజర్వాయర్ కు నీరందించే విధంగా గేట్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతంలో వీలైనంత ఎక్కువ చెరువులకు, భూములకు నీరందిస్తామన్నారు. రానున్న రెండేళ్లలో ఈ ప్రాంతంలో నీటి సమస్య తీరుతుందని శ్రీరామ్ అన్నారు...

**టీడీపీ నాయకుడికి పరిటాల శ్రీరామ్ పరామర్శ**

ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బండి మల్లికార్జున కుమారుడు రూపేంద్ర ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీరామ్ గ్రామంలోని మల్లికార్జున ఇంటికి వెళ్లారు. మల్లికార్జునతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూపేంద్ర మరణం చాలా బాధాకరమని శ్రీరామ్ అన్నారు. ధైర్యంగా ఉండాలని మల్లికార్జున కుటుంబసభ్యులను ఓదార్చారు...

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో ఏర్పాట్లను పూర్తి చేయాలి..

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మరియు డైరెక్టర్ ఆర్ . టి .ఐ. హెచ్.





**అంకుశం న్యూస్ అనంతపురం, జూలై 22 :** జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ అతి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జరిగిన పనుల గురించి సమీక్షించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. దీనికై అవసరమైన మేరకు అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బిల్డింగ్ సెంటర్ పరిసరాలను ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏవైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు సెంటర్ లో ఇప్పటివరకు జరిగిన పనుల నాణ్యతను పరిశీలించారు. అలాగే విద్యార్థుల తరగతి గదులు, కాన్ఫరెన్స్ హాల్, ఇతర గదులనుపరిశీలించారు. .ఈ కార్యక్రమంలో సెంటర్ ఓ.ఎస్. డి .దీప్తి, ఆర్.అండ్.బి. ఎస్.ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**- ఐకమత్యంసమిష్టి కృషితో పార్టీ ను బలోపేతం చేయండి**

**- నార్పల సత్యనారాయణ రెడ్డి కు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన**





**అంకుశం న్యూస్ అనంతపురం, జూలై 22 :** కూటమి ప్రభుత్వం అరాచకాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని, వైయస్సార్ సీపీ కీలక నేతలను టార్గెట్ చేస్తూ అక్రమకేసులు, అక్రమ అరెస్ట్ లు చేస్తూ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ వైఎస్ఆర్సీపీ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నార్పల సత్యనారాయణ రెడ్డి పెద్దఎత్తున పార్టీ శ్రేణులతో వచ్చి అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదవులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

# రాష్ట్రంలో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ అమలు చేయండి.

**- కేంద్ర న్యాయ శాఖ మంత్రి గారికి,**

**- ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ కు,**

**- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి..**




**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 22:** ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే న్యాయవాదుల ఎన్నికలలో ఇప్పటి వరకు ఎలాంటి రిజర్వేషన్ లేకపోవడం వలన బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల కు చెందిన న్యాయవాదులు ఈ ఎన్నికలలో బార్ కౌన్సిల్ మెంబెర్స్ గా ఎలెక్ట్ కాలేక పోతున్నారు. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు

స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుంచి ఇప్పటికి రిజర్వేషన్ లేని వ్యవస్థ ఏమైనా ఉంది అంటే ఒక న్యాయ వ్యవస్థ లోనే బార్ కౌన్సిల్ ఎన్నికలలోనూ, హైకోర్టు, సుప్రీం కోర్ట్ న్యాయ మూర్తుల నియామాకాలలోనూ రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా జరుగుతుంది. ఈ వ్యవస్థ రాజ్యాంగ పరిధిలో పనిచేయడం లేదా అనే అనుమానం మాకు కలుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు. ఒక వైపు సామజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు ఒక వైపు నడుస్తున్నాయి, అసెంబ్లీ, పార్లమెంట్ లలోను చర్చలు నడుస్తున్నాయి, అన్ని రాజకీయ పార్టీలు సామజిక న్యాయం కోసం పని చేస్తున్నాము అని ప్రకటనలు ఇస్తున్నారు. మరి ఎందుకు న్యాయ వ్యవస్థ లో రిజర్వేషన్ అమలు కావడం లేదు? ఈ ప్రశ్న కు సమాధానం చెప్పండి అని రాజకీయ పార్టీ లను, ముఖ్యమంత్రు లను , ప్రధాన మంత్రి ని, రాష్ట్రపతి ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు కోరారు

# హిందూ ధర్మ ప్రచారపరిషత్ నూతన కార్యక్రమాల బ్రోచర్ ను ఆవిష్కరించిన టిటిడి ఛైర్మెన్



**అంకుశం న్యూస్ తిరుమల జూన్ 22:** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కార్యక్రమాల బ్రోచర్ ను టిటిడి ఛైర్మెన్ బీ. ఆర్. నాయుడు ఆవిష్కరించారు. టిటిడి ఈవో జె. శ్యామల రావు, పలువురు టిటిడి బోర్డు సభ్యులతో కలసి మంగళవారం అన్నమయ్య భవన్ లోని సమావేశ మందిరంలో ఛైర్మెన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు పలు కార్యక్రమాలనురూపొందించామన్నారు. విద్యార్థులకు మానవీయ మరియు నైతిక విలువలపై శిక్షణ ఇచ్చేందుకు సద్గమయ కార్యక్రమాన్ని జూలై 28న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా టిటిడి ఆలయాలలో మహిళల కొరకు గాజులు, పసుపు, కుంకుమ మరియు అక్షింతలు సమర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని సౌభాగ్యం పేరుతో ఆగష్టు 08వ తేదీన ప్రారంభిస్తారన్నారు. వీటితో పాటు అక్టోబర్ 02వ తేదీన మన వారసత్వం, ఆగష్టు 15వ తేదీన సన్మార్గం, ఆగష్టు 31న హరికథా వైభవం, అక్టోబర్ 02న అక్షర గోవిందం, డిసెంబర్ 01న భగవద్గీతానుష్టానం - బోధన, 2026 ఏడాది వేసవి సెలవులలో 16 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు సంప్రదాయ భజనపై భజే శ్రీనివాసం - సంప్రదాయ భజన శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. వీటితో పాటు వన - నిధి, గిరిజనార్థనం లాంటి కార్యక్రమాలను రూపొందించినట్లు ఛైర్మెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరుగుతున్న శ్రీ చౌడేశ్వరి దేవి 30వ జయంతి ఉత్సవ వేడుకలు..

**- ఆలయ అభివృద్ధి సంఘం.**



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 22:** పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులు పాటు శ్రీ చౌడేశ్వరీ దేవి 30వ జయంతి ఉత్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బంధనాథం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి) మాట్లాడుతూ జయంతి ఉత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 20న పూల అలంకరణ, 21న అమ్మవారికి గాజుల అలంకరణ, కుంకుమార్చన,తదితర కార్యక్రమాలు అర్చకులు వేదమంత్రాల నడుమ నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి మూడవరోజు అమ్మవారికి కూరగాయల అలంకరణ నిర్వహించడం జరిగిందని ఈ అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగిందని తెలిపారు తదుపరి సాయంత్రం మహిళలచే లలిత సహస్రనామ పారాయణం కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి నాగరాజు, దాసరి మంజునాథ్, బంధనాథం ప్రకాష్, కాచర్ల నారాయణస్వామి, పెద్దకోట్ల విజయ్, పెద్ద కోట్ల భాస్కర్ ,చందా జయ చంద్ర, తో పాటు తొగట కులస్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోండి

**- రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ కు ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి**



**అంకుశం ప్రతినిధి విజయవాడ జులై 22:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధులను రైల్వే శాఖ ద్వారా త్వరితగతిన విడుదల చేయించాలని రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ కు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ ను రైల్ భవన్ లోని ఆయన కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం కలిశారు. .ఈ సందర్భంగా రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. అనంతరం విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ తో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. విజయవాడ రైల్వే డివిజన్లో పెండింగ్ లో వున్న లెవెల్ క్రాసింగ్ నెం. 316 (విజయవాడ - గుణదల), లెవెల్ క్రాసింగ్ నెం. 147 (రాయనపాడు - కొండపల్లి), లెవెల్ క్రాసింగ్ నెం. 148 (విజయవాడ - రాయనపాడు), లెవెల్ క్రాసింగ్ నెం. 8 (విజయవాడ -రామవరప్పాడు), వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జ్లు (RoBs) , రోడ్ అండర్ బ్రిడ్జ్లు (RuBs) నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన రూ. 836.47 కోట్ల నిధులను రైల్వే శాఖ త్వరితగతిన విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తులపై రైల్వే బోర్డ్ ఛైర్మన్ సతీష్ కుమార్ సానుకూలంగా స్పందించటమే కాకుండా .సంబంధింత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

# 100 శాతం సుపరిపాలన కార్యక్రమాన్ని పూర్తి చేసిన వారిని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి బూత్ లో 100 శాతం పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే**



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 22:** అనంతపురం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని 100% పూర్తిచేసిన నాయకులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గ పరిధిలోని 36 మంది బూత్ ఇంచార్జ్ లు సుపరిపాలన కార్యక్రమాన్ని వందకు వంద శాతం పూర్తి చేసారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తిచేసిన 36 మంది బూత్ ఇంచార్జ్ లను, ఆ పరిధిలోని టిడిపి నాయకులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. మరో 10 రోజులు గడువు ఉన్న నేపథ్యంలో మిగిలిన బూత్ ఇంచార్జ్ లు, పార్టీ నాయకులంతా సుపరిపాలన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యం






- డ్రోన్ల వినియోగించి అకతాయిల ఆగడాలపై నిఘా ఉంచండి
- జిల్లాలోని శక్తి టీమ్స్ కు డ్రోన్ల వినియోగంపై ఒకరోజు శిక్షణ...
- మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు జరుగకుండా ఉండాలంటే ఏమి చేయాలో దిశానిర్ధేశం చేసిన జిల్లా ఎస్పీ
- శక్తి టీమ్స్ వినియోగించే 28 టూవీలర్లను జెండా ఊపి ప్రారంభించి విధులపై దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ జగదీష్
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 22:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోడ్రోన్లతో నిఘా వేసి మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పని చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లాలోని శక్తి టీమ్స్ కు డ్రోన్ల వినియోగంపై మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు జరుగకుండా ఉండాలంటే ఏమి చేయాలో ఎస్పీ గారు దిశానిర్ధేశం చేశారు. ముందుగా... మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్, వారు వినియోగించనున్న 28 ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో మహిళలపై ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ జగదీష్ తెలిపారు. శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, రద్దీ ప్రదేశాలు, కాలేజీలు, షాపింగ్ మాల్స్, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో నిఘా ఉంచాలన్నారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా విధులు నిర్వహించి నేరాల శాతాన్ని తగ్గించాలని, మహిళలపై వేధింపులు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అసాంఘిక శక్తులను చట్ట ప్రకారం శిక్ష పడేలా పోలీసులు వ్యవహరించాల్సి ఉందని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు . మహిళలకు, చిన్నారులకు ఆపదలో మేమున్నామంటూ ఓ వైపు ధైర్యాన్నిస్తూ..అరాచక శక్తుల ఆట కట్టించాలన్నారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. నేరాల కు అడ్డుకట్ట వేసేలా ప్రభావంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు.

**- నూతనంగా ఏర్పాటు చేసిన 7 బృందాలు:**

జిల్లా హెడ్ క్వార్టర్స్ లో రెండు బృందాలు, అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ -1, అనంతపురం రూరల్ సబ్ డివిజన్ -1, తాడిపత్రి సబ్ డివిజన్ -1, గుంతకల్లు సబ్ డివిజన్ -1 , కళ్యాణదుర్గం సబ్ డివిజన్ -1 చొప్పున సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తారన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 , 181, 1098, 1930 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు తక్షణమే అప్రమత్తమై వేగవంతంగా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టుబడ్డ అసాంఘిక శక్తులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి తదుపరి చర్యలకై అప్పగించాలన్నారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా శక్తి టీములకు జిల్లా ఎస్.పి జగదీష్ పలు సూచనలు చేశారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు




వివరించేలా టీమ్స్ కృషిచేయాలన్నారు.

**శక్తి యాప్ పనిచేసే విధానం:**

ఒన్ టచ్ SOS బటన్- వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. Shake Trigger/Hand Gesture SoS- యాప్ ఓపెన్ చేయకుండానే SOS అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందించి వేగవంతంగా చర్యలు తీసుకుంటారు.

ముఖ్యమైన ఫీచర్లు: ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్... లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ "శక్తి" యాప్ లో పొందుపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీ కిశోర్ , క్రాంతికుమార్ , వెంకటేశులు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, బాబు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్ , మరియు శక్తి టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించండి






- అక్టోబర్ 15 నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి
- దేశ విదేశాల నుంచి ప్రముఖులు వచ్చే అవకాశం.. భద్రత, వసతులపై అధికారులు అప్రమత్తం
- స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూన్ 22 :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ ఆదేశించారుమంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం, పిజిఆర్ ఎస్ హాలు నందు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో కలసి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం, కల్చర్ అజయ్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అజయ్ జైన్ మాట్లాడుతూ.. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రోజుకు కనీసం 10,000 మంది, ముఖ్యమైన రోజుల్లో గరిష్ఠంగా 60,000 నుండి 70,000 మందివరకు భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు ఒకేసారి గరిష్టాంగ ఎంత మంది భక్తులు రానున్నారో అంచనా వేసి అవసరమైన వసతులు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలి. భక్తులు స్థానికంగా, ఉమ్మడి జిల్లాలు, మన రాష్ట్రం నుండే కాకుండా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఇతర నగరాల నుంచీ, దేశ, విదేశాల నుండి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్లు రవాణా ఏర్పాట్లు, వసతుల కల్పన ముమ్మరంగా చేయాలన్నారు. అన్ని అభివృద్ధి పనులు అక్టోబర్ 15 నాటికే పూర్తవ్వాలి. అన్ని శాఖలూ తగిన ముందుచూపుతో పథకాలు చేపట్టి, సెప్టెంబర్ 30 నాటికి కనీసం 90 శాతం పనులను పూర్తిచేయాలి. అనంతరం మిగిలిన పనులు చివరి వారంలోపు పూర్తిచేయాలన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు కూడా సమర్ధవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం కూడా ముందుగానే పరిగణనలోకి తీసుకుని కేటాయించుకోవాలన్నారు.

రవాణా దృష్ట్యా, బెంగళూరు నుంచి పుట్టపర్తికి వచ్చే రోడ్డు మార్గాలను గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా పెనుకొండ - కొత్త చెరువు మార్గం, బ్రాహ్మణపల్లి - ఏనుముల పల్లి మార్గాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. . ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ , పార్కింగ్ సౌకర్యాలు తగినంతగా ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి బాబా జయంతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే సమీక్షలు జరిపి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమరి ఆదేశాల మేరకు సెక్యూరిటీ ప్లాన్‌ను సమగ్రంగా సిద్ధం చేస్తామన్నారు. భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్ఠమైన పహారా ఏర్పాట్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుని ఈ ఉత్సవాలు దిగ్విజయం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ...భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర వాహనంతో పాటు సిసిటివి కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు అమార్చుతామని, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీమ్‌లు క్షణక్షణం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు.

ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.105 కోట్లు అంచనా వ్యయంతో డీపీఆర్‌ను ప్రభుత్వంకు పంపించినట్టు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో అవసరమైన కార్యక్రమాలన్నింటికీ విస్తృత ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జేసి అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం లో వృద్దురాలికి సన్మానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 22:** ధర్మవరం మాజీ సిల్క్ సోసైటీ డైరెక్టర్ సాయి సతీమణి శ్రీ మతి జయమ్మ ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ఉండగా ఆమెను ఆషాడ మాసం సందర్బంగా పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో తల్లి నారాయణమ్మ జ్ఞాపకార్థం అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో పక్కీరప్ప, మురళి, నాగలక్ష్మి, వెంకట రమణ, సుభాషిణి, మణికంఠ, మంజు నాథ, సాయినాథ్, సుమంత్, గగన విక్రమ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు లో చిన్నారుల ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి సత్య కుమార్



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 22:** ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య,శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మన రాజధాని అమరావతి సమీపం గుంటూరులో డాక్టర్ రామకోటయ్య చిన్నపిల్లల ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ రమేష్?, డాక్టర్ సుస్మిత, వైద్య బృందానికి శుభాకాంక్షలు.తెలియజేసారు

## రాప్తాడుకుపెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యం..

- ఎమ్మెల్యే పరిటాల సునీత
- హంపాపురంలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- గ్రామంలో రైతులకు సబ్సిడీ డ్రోన్ అందజేసిన ఎమ్మెల్యే సునీత






**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 22:** రానున్న నాలుగేళ్లలో రాప్తాడు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, పూలహారాలను తీసుకురావద్దని ఇప్పటికే ఎమ్మెల్యే కార్యాలయం విజ్ఞప్తి చేయగా.. గ్రామస్థులు వాటి స్థానంలో పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, పెన్నులు తీసుకొచ్చారు. వాటిని ఎమ్మెల్యే సునీతకు అందజేయగా స్థానిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా అన్నదాత రైతు సేవా సంఘం వారికి 8లక్షల సబ్సిడీతో డ్రోన్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందుల పిచికారి చేసే విధానాన్ని ఎమ్మెల్యే సమక్షంలో రైతులకు వివరించారు. అనంతరం 50లక్షలఎన్ఆర్ఈజీఎస్, మండల, పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆమె గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏడాది కాలంలో ఒక్కో ఇంట్లో ఎంత లబ్ధి జరిగిందన్నది వివరించారు. ఈ ఒక్క గ్రామంలో గతంలో 1 కోటి నిధులతో బీసీ హాస్టల్ భవనం, 1.50కోట్లతో సీసీ రోడ్లు, ఈ సంవత్సరం 9 లక్షల 20 వేలతో గోకులం షెడ్లు, 28 మందికి 26 లక్షలు 36 వేలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 11 కోట్లు 45 లక్షలు రుణాలు ఇచ్చామన్నారు. రాప్తాడు మండలంలో 12కోట్లతో రోడ్ల నిర్మాణాలు, 6,163 మందికి సంవత్సరానికి 35 కోట్ల 47లక్షలు పింఛన్ల రూపంలో అందజేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద 33 మందికి 24లక్షలు, 6,696 గృహాలకు కొళాయి కనెక్షన్లకు 1 కోట్ల 22 లక్షలు కేటాయించినట్టు చెప్పారు. తల్లికి వందనం 5,017 మందికి 6 కోట్ల 52 లక్షలు అందిందన్నారు. 12,539 రేషన్ కార్డులు, 4 కోట్ల 52 లక్షలు ఉపాధి హామీ నిధులు ఇచ్చారన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 27 కోట్ల 35 లక్షలు ఇచ్చారన్నారు. 6కోట్లతో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు. ఏడాది కాలంలోనే ఇన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని.. రానున్న నాలుగేళ్లలో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చూస్తారన్నారు. ముఖ్యంగా రాప్తాడులో ఇప్పటికే జాకీ పరిశ్రమను వైసీపీ నాయకులు కమీషన్ల కోసం వెళ్లగొట్టారన్నారు. అందుకే ఆ పరిశ్రమ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. ఇలాంటి పరిశ్రమలు మరిన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో నుంచి చిగిచెర్ల - ధర్మవరం లింక్ వరకు ఉన్న మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు వేయించమని విజ్ఞప్తి చేయగా త్వరలోనే తారు రోడ్డు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది...

## తల్లికి వందనం పథకం తల్లులకు మేలు!

రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి సురువు శ్రీ లత.



**అంకుశం ధర్మవరం జులై 22:** రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువుల కోసం పేదలలో విద్యా విలువలు కాపాడేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపడం తల్లులకు ఒక వరం లాంటిదని అన్నారు. ఈ పథకం ద్వారా నిరు పేద కుటుంబాలలో విద్య విజ్ఞాన కాంతులతో విలసిల్లాలని కోరారు.